**350 వ అధ్యాయం**

# ٣٥٠ - بَابُ تَحْرِيمِ الشَّفَاعَةِ فِي الْحُدُودِ

# దేవుడు నిర్ణయించిన శిక్షల విషయంలో సిఫారసు చేయటం నిషిద్ధం

قَالَ اللهُ تَعَالَى: ﴿ ٱلزَّانِيَةُ وَٱلزَّانِي فَٱجْلِدُوا۟ كُلَّ وَٰحِدٍ مِّنْهُمَا مِا۟ئَةَ جَلْدَةٍ وَلَا تَأْخُذْكُم بِهِمَا رَأْفَةٌ فِى دِينِ ٱللَّهِ إِن كُنتُمْ تُؤْمِنُونَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ ﴾ [النور: ٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"వ్యభిచారిణి, వ్యభిచారి - ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికీ నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి. మీరు అల్లాహ్‌పై, అంతిమ దినంపై విశ్వాసం ఉన్నవారే అయితే, వారి మీద కనికరం చూపే తలంపు అల్లాహ్ ప్రసాదించిన ధర్మ (నిర్వ హణ) విషయంలో మిమ్మల్ని అడ్డుకోరాదు." *(అన్‌నూర్:2)*

## ముఖ్యాంశాలు

1) పై ఆయతులో పేర్కొనబడిన శిక్ష అవివాహిత స్త్రీ పురుషులకు ఉద్దేశింపబడినది. ఎందుకంటే వివాహిత స్త్రీ పురుషులు వ్యభిచారం చేస్తే దానికి శిక్ష వేరుగా ఉంది. వారికి 'రజ్మ్' (శిలా) శిక్ష విధించబడుతుంది. వివాహిత వ్యభిచారులకు, అవివాహిత వ్యభిచారులకు విధించబడే శిక్షల్లో వ్యత్యాసం ఉందన్న విషయంపై దైవప్రవక్త సహచరులు, ముస్లిం సమాజ పండితులు, ధర్మవేత్తలందరి మధ్య ఏకాభిప్రాయం ఉంది.

2) శిక్షల్ని అమలు జరిపేటప్పుడు ఎటువంటి కనికరాన్ని ప్రదర్శించకూడదు. నేరం రుజువైన తర్వాత నేరగాళ్ళకు అల్లాహ్ విధించిన శిక్షను అమలు జరపటంలో కనికరం చూపటం విశ్వాస విరుద్ధమైన చర్యగా భావించబడుతుంది. నేరగాళ్ళపై కనికరం చూపటమే విశ్వాస విరుద్ధమైన చర్య అయినప్పుడు అసలు ఇస్లామీయ శిక్షల్నే పాశవిక శిక్షలుగా ఖరారు చేసేవారి హృదయాల్లో అల్లాహ్ పట్ల, ఆయన ధర్మం పట్ల విశ్వాసం (ఈమాన్) లేశ మయినా ఉంటుందా?! మొత్తానికి తెలిసేదేమిటంటే ఈమాన్ (విశ్వాసం) అనేది ధర్మంపై నిలకడను ప్రదర్శించాలని, ఇస్లామీయ విధుల నిర్వహణలో చాలా ఖచ్చితంగా ఉండాలని ప్రబోధిస్తోంది.

1772. హజ్రత్ అయిషా (రజి.అన్హా) కథనం: ఓసారి మఖ్జూమ్ కుటుంబానికి చెందిన ఒక స్త్రీ దొంగతనం చేసింది. (ఆమెకు హస్తఖండన శిక్ష విధించబడుతుంది అనటంతో) ఖురైషులు ఆందోళన చెందారు.

అప్పుడు వారు పరస్పరం సంప్రతించుకొని, "ఈ విషయం గురించి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడగలవారెవరు?" అని అన్నారు. వారిలో కొందరు "ఉసామా బిన్ జైద్ తప్ప మరెవరూ ఈ విషయం గురించి దైవప్రవక్త(సల్లం)తో మాట్లాడలేరు, ఆయన దైవప్రవక్తకు ప్రియతములు" అని చెప్పారు. (చివరికి వారంతా ఉసామాను దైవప్రవక్త దగ్గర సిఫారసు చేయటం కోసం ఒప్పించారు.) అలాగే ఉసామా వెళ్ళి దైవప్రవక్త (సల్లం)తో ఈ విషయం గురించి మాట్లాడారు. అందుకు దైవప్రవక్త (సల్లం) ఉసామాను మందలిస్తూ, "ఏమిటీ నువ్వు దేవుడు నిర్ణయించిన శిక్షలలో ఒకదాని గురించి సిఫారసు చేయటానికి వచ్చావా?" అని అన్నారు.

ఆ తర్వాత లేచి ప్రజల ముందు ఉపన్యసిస్తూ, "మీకు పూర్వం గతించిన జాతులను ఈ విషయమే నాశనం చేసింది. వారు తమలో పలుకుబడి గల వ్యక్తి ఎవరైనా దొంగతనం చేస్తే అతడ్ని శిక్షించకుండా వదలిపెట్టేవారు. అదే బలహీనుడెవడైనా దొంగతనం

١٧٧٢ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا، أَنَّ قُرَيْشاً أَهَمَّهُمْ شَأْنُ المَرْأَةِ المَخْزُومِيَّةِ الَّتِي سَرَقَتْ فَقَالُوا: مَنْ يُكَلِّمُ فِيهَا رَسُولَ اللهِ ﷺ؟ فَقَالُوا: وَمَنْ يَجْتَرِىءُ عَلَيْهِ إِلَّا أُسَامَةُ بْنُ زَيْدٍ، حِبُّ رَسُولِ اللهِ ﷺ، فَكَلَّمَهُ أُسَامَةُ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «أَتَشْفَعُ فِي حَدٍّ مِنْ حُدُودِ اللهِ تَعَالَى؟» ثُمَّ قَامَ فَاخْتَطَبَ، ثُمَّ قَالَ: «إِنَّمَا أَهْلَكَ الَّذِينَ قَبْلَكُمْ أَنَّهُمْ كَانُوا إِذَا سَرَقَ فِيهِمُ الشَّرِيفُ تَرَكُوهُ، وَإِذَا سَرَقَ فِيهِمُ الضَّعِيفُ، أَقَامُوا عَلَيْهِ الحَدَّ، وَايْمُ اللهِ لَوْ أَنَّ فَاطِمَةَ بِنْتَ مُحَمَّدٍ سَرَقَتْ

لَقَطَعْتُ يَدَهَا». متفقٌ عليه. وفي رِوَايةٍ: فَتَلَوَّنَ وَجْهُ رسولِ اللهِ ﷺ فَقَالَ: «أَتَشْفَعُ فِي حَدٍّ مِنْ حُدودِ اللهِ!؟» قَالَ أُسَامَةُ: اسْتَغْفِرْ لِي يَا رَسُولَ اللهِ! قَالَ: ثُمَّ أَمَرَ المَرْأَةَ، فَقُطِعَتْ يَدُهَا.

చేస్తే అతడ్ని శిక్షించేవారు. దైవంసాక్షి! ముహమ్మద్ కూతురు ఫాతిమా అయినా సరే దొంగతనం చేస్తే నేనామె చేతిని కూడా నరికితీరుతాను" అని అన్నారు. (బుఖారీ-ముస్లిం)

వేరొక ఉల్లేఖనం ప్రకారం (ఉసామా (రజి) దాని గురించి మాట్లాడగానే) ఆయన మొహం రంగు మారిపోయింది. "నువ్వు దేవుని శిక్షలలో ఒకదాని గురించి సిఫారసు చేస్తున్నావా?" అని ఆయన మందలించారు. దానికి ఉసామా (రజి) "దైవప్రవక్తా! నా క్షమాపణ కోసం ప్రార్థించండి" అని కోరారు. ఆ తర్వాత దైవప్రవక్త (సల్లం) ఆజ్ఞ మేరకు ఆ స్త్రీ చేతిని నరికి వేయటం జరిగింది.

*(సహీహ్ బుఖారీలోని అంబియా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని శిక్షల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) ఇస్లామీయ చట్టం విధించే శిక్షలు విశ్వప్రభువైన అల్లాహ్ చేత నిర్ణయించబడినవి. కనుక ఒకరి సిఫారసు మీద వాటిని మాఫీ చేయటానికి, లేదా కనీసం వాటిలో హెచ్చుతగ్గులు చేయటానికి కూడా మానవుల్లో ఎవరికీ అధికారం లేదు. ఆఖరికి ఇస్లామీయ రాజ్యపాలకుడైన ఖలీఫాకు సైతం ఈ విషయంలో ఎటువంటి సిఫారసు అధికారం లేదు. 2) అలాగే శిక్షల అమలు విషయంలో పేద ధనిక, ఉచ్ఛ నీచ, కులీన-కులహీన, స్త్రీ పురుష అన్న భేదభావం మచ్చుకైనా ఉండరాదు. చట్టం దృష్టిలో అందరూ సమానులే. నేరం చేసినవాడు ఎంత గొప్పవాడైనా సరే శిక్షను అమలు జరిపే విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు, క్షమాభిక్షలు ఉండవు. 3) గత సమాజాల సంఘటనలను తెలుసుకొని గుణపాఠం నేర్చుకోవాలి. వారి వినాశానికి కారణమైన విషయాలకు దూరంగా ఉండాలి. 4) ఈ హదీసు ద్వారా హజ్రత్ ఉసామా (రజి)గారి ఔన్నత్యం, దైవప్రవక్త (స)తో ఆయనకు గల సాన్నిహిత్యం బోధపడుతున్నాయి. అయితే అటువంటి ఔన్నత్యం, దైవప్రవక్త ఆస్థానంలో చనువు కూడా శిక్ష విషయంలో ఆయన చేసిన సిఫారసు అమోదించబడేలా చేయలేక పోయాయన్న విషయం గమనార్హం.